పెద్దమ్మాయికి
పెళ్ళికాకుండా
చిన్నమ్మాయికి
సంబంధం చూస్తే
పెళ్ళెవరికి జరిగింది?

ఆరెల్. లావణ్య కథ

# టెన్షన్

రోహిణికార్తె ఎండ నిప్పులు చెరుగుతోంది...

వేడి గాడ్పులు నిప్పు సెగల్లా వీస్తున్నాయి...

వట్టి వేళ్ళను నీళ్ళతో తడుపుతూ — 'అబ్బబ్బ ఏం ఎండలో ఏం ఫాడో' తనలో తాను అనుకుంటూ మెస్‌లోంచి బైటకి చూశాడు రఘునందం—

వీధిలో మనుష్య సంచారం లేదు.

పిట్ట సయితం — భయపడి పారిపోయినట్లు...

నల్లటి తారురోడ్ — ఎండలో మాడిమాడి మరింత నల్లగా కొట్టొస్తోంది—

వట్టివేళ్ళ చాప దించేసి లోపలకెళ్ళి ఇంకొన్ని నీళ్ళు తెచ్చి కొంచెం కొంచెం నీళ్ళు పోస్తూ తడపసాగాడు....

నీళ్ళన్నీ అయిపోయాక — మళ్ళీ బైటకి చూశాడు...

రఘునందానికి అదో అలవాటు...

మాటి మాటికి వీధిలోకి చూడటం—

ఏదో చూడటం కోసమూ కాదు—

ఎవరికోసమో ఎదురు చూడటమూ కాదు—

చాలా మందికి అనవసరమైన అలవాట్లు లాగానే—

రఘునందానికి అర్థం లేని అలవాటు ఇది!

యథాప్రకారంగా అలా వీధివైపుకి ఇలా లోపలకెళ్ళబోతూ గబుక్కున ఆగి చూశాడు... ఇంటిముందాగిన పోస్ట్‌మాన్ —



"పోస్ట్‌మేన్" చెప్పాడు.

గబగబా అడుగులేసుకుంటూ వచ్చి — పిట్టగోడమీంచి లెటరందుకున్నాడు.

"టు" అడ్రస్‌లో అక్షరాలవి ఎవరివో గుర్తు పట్టలేకపోతున్నాడు.

లెటర్ని వెనక్కి తిప్పి చూస్తూ లోపలికొచ్చాడు. అడ్రస్ లేదు.

'ఎవ్రాశారబ్బా!?' తనని తానే

ప్రశ్నించుకుంటూ పడక్కుర్చీలో వాలి రేడియో మీద కళ్ళజోడు అందుకున్నాడు — చదవటం కోసం—

క్షణంలో వుత్తరాన్ని చింపి — చదువుతూ ముందు కొద్దిగా ఆశ్చర్యపోయాడు.

కొంచెం సేపు తర్వాత ఆనందంగా నవ్వుకున్నాడు.

పూర్తిగా చదివాక — సందిగ్ధతలో పడిపోయి చాలా సేపు అలా ఆలోచిస్తూండిపోయాడు—

* * *

వంటింటి తలుపు గడియేసొచ్చి గమ్మమీద కూలబడుతూ అడిగింది కాత్యాయని — "వుత్తరమనుకుంటా. ఎక్కడ్నుంచి?"

మా పెదనాన్న కూతురు వల్లి అని ఎప్పుడూ చెప్తుండేవాణ్ణి చూడు...

"హోహో. మీ వియ్యపురాలా!?" చీరకొంగు చల్లటి రాయిమీద పరుచుకుని నడుంవాలుస్తూ — నవ్వుతూ అంది.

చిన్నప్పుడు పెళ్ళిళ్లాటల్లో— వల్లిని వియ్యపురాలా అని పిల్చేవాడ్ని రఘునందం. మాటల్లో కాత్యాయనికి చెప్తూండేవాడు ఆ సంగతిని.

ఎన్నేళ్ళ తర్వాత రాసిందని!

"ఏం రాసిందని అడగవే!?"

"చెప్పండి. వింటా."

"వల్లి నాకు నిజంగానే వియ్యపురాలు కావాలనుకుంటోందిట. తన వొక్కగా వొక్క కొడుక్కు మన పిల్లనే కోడలిగా చేసుకుతీరాలంటూ రాసింది—" అబ్బురంగా చెప్పాడు.

"ఏంటి!?" — ఒక్కసారిగా లేచి కూర్చుని విస్మయంగా అడిగింది— "మన శ్యామలకే!?"

"—కాదు మాధవికి" నిదానించి చెప్పాడు మళ్ళా.

—"వల్లికొడుక్కి ఇరవై ఏడేళ్ళు. శ్యామలకు ఇరవై ఎనిమిది."

"అయ్యయ్యో. ఒక్క ఏడాది తేడా. ప్స్" డిజప్పాయింట్ అవుతూ అంది కాత్యాయని — "అయితే కుదరదు"

"కుదురుతుంది" వెంటనే అందుకున్నాడు.

"ఏవిటే మీరంటోంది" అన్నట్టు చూస్తున్న భార్య నుద్దేశించి అన్నాడు — "కుదురుతుంది. కానీ శ్యామలకు కాదు. మాధవికి."

"మాధవికా!?"

"ఔను. మాధవికి ఈ సంబంధాన్ని ఖాయం చేసేస్తున్నా— ముహూర్తాలు పెట్టుకునే ముందు పిల్లను ఓసారి చూసుకోమని వుత్తరం రాస్తున్నా" నిర్ణయంగా చెప్పాడు.

కంగారు పడ్తూ అంది కాత్యాయని — "పెద్దమ్మాయికి కాకుండా చిన్నమ్మాయికి పెళ్ళా!?"—

"అలాంటివన్నీ పట్టుకేలాడితే — బంగారంలాంటి సంబంధం — ఇంజనీర్ అల్లుడు తప్పిపోతాడు. నువ్వూరుకో ఇక" కసిరి చెప్పాడు.

కాత్యాయని ఆందోళనలో పడిపోయింది.

ఇంతసేపు అంతా విన్న మాధవి —

గదిలోంచి రివ్వున దూసుకొచ్చి — తండ్రి ముందు ఆగి — అంది— "ఏమిటి నాన్నగారూ అంటున్నారు? అక్కయ్య పెళ్ళికాకుండా — నాకు పెళ్ళా!?"

కూర్చోమని సైగచేస్తూ కూతురితో చెప్పాడు రఘునందం "అనుకున్నప్పుడల్లా అవకాశాలు కలిసిరావు. అదృష్టం వొకసారే వస్తుంది. వివాహశుభ ఘడియ గుమ్మం వరకూ వచ్చాక ఆహ్వానించకపోతే — అది మూర్ఖత్వమౌతుంది. తిరిగ్గా పశ్చాత్తాపడే పరిస్థితి కొని తెచ్చుకోవటం అవివేకమౌతుంది. నే చాలా బాగా ఆలోచించే — గట్టి నిర్ణయాన్ని తీసుకున్నా. అయినా — ఈ ఉత్తరాన్ని చదువ్. అన్ని సంగతులు తెలుస్తాయి నీకు."

"సంగతి ఏదైనా కానీయండి. నా అదృష్టం అక్కయ్యకు. దురదృష్టంగా పరిగణించటం — నా ఈ అవకాశం — అక్కయ్య జీవితం అవమానాలకు పరిణమించటం — నా కిష్టంలేదు—

'మీ పెద్దమ్మాయి పెళ్ళి ఎప్పుడూ' అంటూ నలుగురూ అడిగే ప్రశ్నలకు ఇప్పుడు తటపటాయించి జవాబిస్తున్నారు.

'చిన్నమ్మాయి పెళ్ళి చేసారు ఇక పెద్దమ్మాయి పెళ్ళి చేయరా?' అనే మంది ప్రశ్నలకు సందేహిస్తూ జవాబు చెప్పుకోవాల్సి వుంటుంది— ఇలా అయితే.

బంధువులు, స్నేహితులు, ఇరుగు, పొరుగూ రేపు పదిమంది యాభైరకాలుగా అడిగే మాటలకి, చూసే చూపులకి వేసే అననిందలకి, చేసే అవమానాలకి అక్కయ్యని గురిచేయటానికి మీకు — కాదు — మనకి న్యాయమేనంటారా నాన్నగారూ!?' ఆవేశంగా అడిగింది.

"… …"

"వీల్లేదు. ఈ పెళ్ళి జరగదు. సంబంధం కుదరదని రాసేయండి" స్పష్టంగా చెప్పేసింది.

రఘునందం మనసు అందుకు ఇష్టపడటంలేదు.

కూతురికి నచ్చచెప్పటం కోసం — మళ్ళా ప్రయత్నించాడు—



### ధోరణి

మంత్రి పి.ఏని పిల్చి అడిగాడు — నీరసంగా.

"ఏమయ్యా పిఏ, డాక్టర్ చెప్పినట్లు బ్లడ్ టెస్ట్‌లూ అవీ రిపోర్ట్ తెచ్చావా?"

"ఏం కంగారు పడకండి సార్. రిపోర్ట్‌లో రిమార్కులేం లేకుండా వుండటం కోసం తలా వొక వెయ్యి యిచ్చి మంచి రిపోర్ట్ రాయించుకొచ్చేశా. ఇదిగో చూడండి కావాలంటే" తన మామూలు ధోరణిలో చెప్పేశాడు.

—ఋషిశ్రీ (కమ్మపాలెం)

"చూడు మాధవీ. అక్కయ్య నాకు శత్రువుకాదు. మీరిద్దరూ నాకు రెండు కళ్ళు. ఇంకా చెప్పాలీ అంటే — నీ కన్నా శ్యామల అంటేనే నాకు ప్రీతి. ఎందుకంటే — శ్యామలకి — దానికేం కావాలో — దాన్నికన్న తండ్రిగా నాకే బాగా తెలుసు. దాన్ని చిన్నప్పట్నుంచీ కూడా నీ విషయాల్లో కన్నా దాని సంగతుల్నే శ్రద్ధ వహిస్తూ వస్తున్నా. దాని కోరికల్ని, మనసుని అర్థం చేసుకోగల వరుడు కోసం ఐదేళ్ళుగా వెతుకుతున్నా. ఏ ఒక్కటీ సంతృప్తినివ్వ లేదునాకు. ఏదో కారణంతో— ప్రతి సంబంధం తప్పిపోతోంది.

అందుకే పెద్దలంటారేమో— కళ్యాణ ఘడియ తోసుకొస్తే ఆపతరమే అని — అక్షరాలా అది నిజమౌతోంది— నీ విషయంలో. ఇంకేం అడ్డుచెప్పొద్దు —" ఖచ్చితంగా చెప్పాడు. అయిష్టంగా — తల అడ్డంగా వూపింది.

"సారీ నాన్నగారు. నేను మీతో ఏకీభవించలేకపోతున్నా. అక్కయ్య పెళ్ళి వరకు ఆగమని రాయండి. లేదంటే వొద్దని చెప్పేయండి. అంతేకానీ— తగుదునమ్మా అంటూ — అక్కకంటే ముందు పెళ్ళి చేసుకోవటం మాత్రం జరగదంతే—" మొండిగా చెప్పింది.

కూతురి ధోరణి చిరాకు పుట్టించినా శాంతంగా ఆలోచించాడు కాసేపు—

తర్వాత తల పరికించి చెప్పాడు

"సరే. మనం వాదించుకోవటం మానేద్దాం. శ్యామలని కలిసి సంప్రదిద్దాం ఏం?!"

" గుడ్ సజెషన్. అలా చేద్దాం" తేలిగ్గా నిట్టూర్చి అంది మాధవి.

అప్పటిదాకా వాళ్ళిద్దరి వాదన వింటున్న కాత్యాయని

ఇంకెప్పుడు సాయంత్రం అవుతుందా బాంక్ నుంచి శ్యామల ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తోంది.

* * *

నొక్కసారిగా ఫకాల్న నవ్వింది శ్యామల అంతా విన్నాక...

"ఏవిటీ. యింత చిన్నదానికి నన్ను మీరు సంప్రదించాలా" మళ్ళీ నవ్వి అంది శ్యామల

"నాన్నగారూ. మాధవి చిన్నపిల్ల. దానికేం తెలుసు. ఆ మాటకొస్తే నేను కూడా నేనుకూడా చిన్నపిల్లనే. మీ వయసులో, అనుభవంలో, విజ్ఞానంలో ఎన్నోవంతుని నేను?

మాధవికి ఈ సంబంధం ఖాయం చేసేయండి. మీరింకేం ఆలోచించొద్దు. ఫలానా తారీఖున వాళ్లని రమ్మని రాసేయండి —"తేల్చి చెప్పేసింది.

శ్యామల ప్రేమకు, తన నిర్ణయాలపై గల విశ్వాసానికి రఘునందం కళ్ళు ఆనందంతో చెమర్చాయి.

* * *

"అక్కా. నువ్ కూడా అదేమాటా?" బాధపడ్తూ అడిగింది.

"నీ మొఖంలే. అక్కయ్య మీద ప్రేమ వుంచులే కానీ, ఇంతంత త్యాగాలేం